
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక








ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | మంగళవారం 20 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## 2260 స్పెషల్ ఎడ్యూకేషన్

# టీచర్ల నియామకం

రేషన్ స్థానంలో నగదు బదిలీ

ఏపీఐఐసీకి 615 ఎకరాల కేటాయింపు..

ఏపీ కేబినెట్ నిర్ణయం

సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం

త్వరలోనే విద్యుత్ ఇంధన వనరుల కేంద్రంగా మారనున్న అనంతపురం



- డైకిన్ ఏసీ తయారీ సంస్థకు శ్రీసిటీలో విస్తరణకు అనుమతి
- అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏలూరు వద్ద ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం
- మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చ
- బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగం లేదు
- వికలాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి
- మిగిలిన వారికి రేషన్ దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ
- పలు చోట్ల ఛైర్మన్, ఉప ఛైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను సమాచార శాఖమంత్రి కొలుసు పార్థ సారధి మీడియాకు వివరించారు. విశాఖ డిప్యూటీ మేయర్‌తో పాటు పలు చోట్ల ఛైర్మన్, ఉప ఛైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు ఇలాంటివి జరగకుండా బాధ్యత తీసుకోవాలని సూచించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగం లేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. వికలాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మిగిలిన వారికి రేషన్ దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. వాహనాల ద్వారా రేషన్ సరఫరా వల్ల స్మగ్లింగ్‌కు అవకాశం ఇస్తూ పథకం దుర్వినియోగం జరుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దుకాణంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు - మిగతా2లో

## ‘డీడీ నెక్స్ట్ లెవల్ చిత్రం’పై

# చట్టపరమైన చర్యలు



- టీటీడీ పాలకమండలి నిర్ణయం
- నేడు టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం
- సోషల్ మీడియాలో వివరాలు వెల్లడించిన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు
- శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసిన సినిమా బృందంపై చర్యలకు ఆమోదం
- తిరుమల కొండల్లో పచ్చదనం 80 శాతానికి పెంపు
- స్విమ్స్‌కు అదనపు చేయూత ఇవ్వాలని నిర్ణయం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తిరుపతి**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఈ ఉదయం జరిగిన సమావేశంలో భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, వైద్య సేవలు, భద్రతాంశాలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలకు ఆమోదం తెలిపింది. ముఖ్యంగా, శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా - మిగతా3లో

## మనకూ టైం వస్తుంది..

# వాళ్లకు సినిమా చూపిస్తాం



- మనం అన్నీచేసి 30శాతం పనులు చేశాం
- రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా అభివృద్ధి పనులు కేవలం వైసీపీ హయాంలోనే జరిగాయి
- ఈరోజు ఇవన్నీ నాశనం అయిపోతున్నాయి
- వ్యవస్థలను చంద్రబాబు నాశనం చేస్తున్నాడు
- ప్రజలను వెన్నుపోటు పొడిచాడు
- ఎవరూ ప్రశ్నించకూడదని భయానక పరిస్థితులను తీసుకు వచ్చాడు
- రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. “కలియుగంలో రాజకీయాలు చేయాలం టే భయం ఉండకూడదు. కేసులకు, జైళ్లకూ భయపడ కూడదు. అలా అయితేనే రాజకీయాలు చేయగలం. తెగువ, ధైర్యం ఉంటేనే రాజకీయాలు చేయగలం. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి:” అంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో మంగళవారం వైఎస్ జగన్ భేటీ అయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులతో సమావేశమైన వైఎస్ జగన్.. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. “మన హయాంలో ఈ తరహా రాజకీయాలు చేయలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం స్వీప్ చేశాం. తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీకి 18, మనకు 16. టీడీపీ వాళ్లని లాక్కుందామని ఎమ్మెల్యే - మిగతా3లో

## ఏపీలో విద్యాసంస్కరణలపై

# దేశ వ్యాప్తంగా చర్చ




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఏపీలో విద్యాసంస్కరణలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈనాటి షైనింగ్ స్టార్లే ఏపీ విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని వెల్లడించారు. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ స్కూళ్ల ఉత్తమ విద్యార్థులతో యాడ్స్ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. కష్టపడి పనిచేయడంలో చంద్రబాబుని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. షైనింగ్ స్టార్స్ పేరుతో ఉత్తమ - మిగతా3లో

## జూన్ 5లోగా

# విచారణకు రండి

**హైదరాబాద్**



తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరంపై విచారణ కమిషన్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌లకు నోటీసులు ఇచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం సమయంలో, బీఆర్ఎస్ పాలన సమయంలో కేసీఆర్ సీఎం కాగా, నీటిపారుదలశాఖా మంత్రిగా హరీష్ రావు, ఆర్థికశాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పనిచేశారు. 15 రోజుల్లో విచారణకు హాజరు కావాలని నోటీసులలో కమిషన్ పేర్కొంది. జూన్ 5వ తేదీలోగా విచారణకు - మిగతా3లో

# 'డీడీ నెక్స్ట్ లెవల్ చిత్రం'పై చట్టపరమైన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

వ్యవహరించిన 'డీడీ నెక్స్ట్ లెవల్' చిత్రబృందంపై చట్టపంమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ వివరాలను బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

**పచ్చదనం పెంపునకు పెద్దపీట**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో పచ్చదనాన్ని మరింతగా పెంచాలని టీటీడీ నిర్ణయించింది. ప్రస్తుతం 68.14 శాతంగా ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ సహకారంతో 80 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత దశలవారీగా నిధులు విడుదల చేయనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.74 కోట్లు, 2026-27లో రూ.1.13 కోట్లు, 2027-28లో రూ.1.13 కోట్లను అటవీశాఖకు అందజేయాలని నిర్ణయించింది.

**ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్**

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వేంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, నాగాలాపురం వేదనారాయణస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాల సమగ్రాభివృద్ధికి బృహత్ ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) రూపొందించాలని బోర్డు తీర్మానించింది. ఇందుకోసం ఆర్కిటెక్ట్‌ల నుంచి సాంకేతిక, ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించనుంది.

**విశ్రాంతి భవనాల పేర్ల మార్పు, క్యాంటీన్ల లైసెన్స్ ఫీజు**

తిరుమలలోని విశ్రాంతి భవనాల పేర్ల మార్పు విషయంలో స్పందించని ఇద్దరు దాతలకు చెందిన గృహాల పేర్లను టీటీడీయే మార్చాలని నిర్ణయం తీసుకుంది. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్ నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే, తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్ల లైసెన్సు ఫీజును నిర్ణయించే అంశానికి ఆమోదం తెలిపారు. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరున్న సంస్థలకు ఈ క్యాంటీన్లను



అప్పగించాలని నిర్ణయించారు.

**స్విమ్స్‌కు అదనపు చేయూత**

రాయలసీమ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఆర్థిక సహాయాన్ని పెంచుతూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఏటా అందిస్తున్న రూ.60 కోట్లకు అదనంగా మరో రూ.71 కోట్లు ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. స్విమ్స్‌లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని, 85 శాతం నిర్మాణాలు పూర్తయిన ఆంకాలజీ, పద్మావతి చిన్న పిల్లల ఆసుపత్రి భవనాల మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. శ్రీవారి వైద్య సేవలను కూడా విస్తృతం చేయాలని తీర్మానించారు.

**ఇతర కీలక నిర్ణయాలు**

ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాలను సందర్శించే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఆధ్యాత్మిక, పర్యావరణ, మౌలిక సదుపాయాలను మరింతగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. టీటీడీలో పనిచేస్తున్న అన్యమతస్థులను బదిలీ చేయడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని, అవసరమైతే స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకోవాలని ఆమోదించారు. తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా యాంటీ డ్రోన్ టెక్నాలజీని వినియోగించాలని నిర్ణయించి, తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒంటిమిట్టలో భక్తులకు అన్నదానం సేవలను మరింతగా పెంచాలని తీర్మానించారు. తుళ్లూరు మండలం అనంతవరంలోని టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రూ.10 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

# మనకూ టైం వస్తుంది.. వాళ్లకు సినిమా చూపిస్తాం

-మొదటిపేజీ తరువాయి

అడిగాడు. కాని, మన పార్టీ ఎమ్మెల్యేను మనం హౌస్ అరెస్ట్ చేయించాం. ప్రజాస్వామ్యంగా అక్కడ ఎన్నిక జరిగేలా చూశాం, కాబట్టే అక్కడ టీడీపీ గెలిచింది. రాష్ట్రంలో కులం, మతం, రాజకీయాలు చూడకుండా, చివరకు టీడీపీ వాళ్ల సమస్యలనూ తీర్చాం. ..జగనన్నకు చెబుదాం నంబర్‌కు ఫోన్ చేస్తే చాలు వెంటనే స్పందించి పరిష్కారం చూపాం. స్పందన కార్యక్రమం ద్వారా కూడా వివక్ష లేకుండా పరిష్కారాలు చూపాం. అత్యధికంగా టీడీపీ వాళ్లకు చెందిన సమస్యలకు పరిష్కారాలు చూపి మంచి పరిపాలన అందించాం. ఇవాళ చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడు" అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే.. ఆయన మాటల్లోనే..

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు

తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీడీపీ పోటీకి పెట్టి, లాగేసుకునే ప్రయత్నంచేస్తోంది

అయినా సరే మెజార్టీ వైయస్సార్‌సీపీ ఉండడంతే ఎన్నికను ఆపుతున్నారు: పోలీసులు వైయస్సార్‌సీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు, టీడీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు సంఖ్యాబలం లేకపోయినా నర్సారావుపేట, కారంపూడిల్లో గెలిచామని ప్రకటించుకున్నారు కుప్పం మొదలుకుని ఎక్కడ చూసినా ఇలాంటి పరిస్థితే రాప్తాడులో రామగిరి ఉప ఎన్నికలో అరాచకాలకు అంతులేదు ప్రజాస్వామ్యంలో ఒక పార్టీ గుర్తుమీద, ఒక పార్టీ బి-ఫాం మీద గెలిచినప్పుడు, సంఖ్యాబలంలేకపోయినా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవాళ్లు అక్రమాలను ప్రోత్సహించడం ఎంతవరకూ సమంజసం పోలీసులను పెట్టి బెదిరిస్తున్నారు యలమంచిలిలో మన వాళు గట్టిగా నిలబడి గెలుపును సాధించుకున్నారు ఏ ప్రభుత్వంపైన అయినా వ్యతిరేక రావాలంటే సమయం పడుతుంది కాని చంద్రబాబుగారి పరిపాలనలో నెలల్లోనే విపరీతమైన వ్యతిరేకత వచ్చింది మనకన్నా ఎక్కువ చేస్తానని చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చాడు జగన్ ఇచ్చేవన్నీ ఇస్తాను, అంతకంటే ఎక్కువ ఇస్తానన్నాడు కాని వాటన్నింటినీ తుంగలో తొక్కాడు కాని, మన ప్రభుత్వంలో ప్రతి కార్యకర్త మనం అమలు చేసిన మేనిఫెస్టోతో ప్రతి ఇంటికీ వెళ్లాడు గడపగడపకూ కార్యక్రమం కింద మూడుసార్లు ప్రతి ఇంటికీ వెళ్లారు: 99శాతం హామీలను అమలు చేసిన పార్టీ భారతదేశ చరిత్రలో వైయస్సార్‌సీపీ మాత్రమే

**మనం చేసిన మంచి ఎక్కడకూ పోదు**

10 శాతం ప్రజలు చంద్రబాబు ఏదో చేస్తారని నమ్మారు

ఇప్పుడు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు ఫుట్‌బాల్ తన్నినట్టు ఈ ప్రభుత్వాన్ని తంతారు వైఎస్సార్‌సీపీ మాదిరిగా ప్రతి ఇంటికీ వెళ్లే ధైర్యం టీడీపీకి ఉందా? హామీల అమలుపై గట్టిగా నిలదీస్తారనే భయం వారికి ఉంది మాట ఇవ్వడం అంటే వెన్నుపోటు మాత్రమే అని చంద్రబాబుగారు నిరూపించారు పేదవాడి వైద్యం గురించి ఆలోచించే పరిస్థితి లేదు ఆరోగ్య శ్రీని నిర్వీర్యం చేశారు రూ.3600 కోట్లు



పెండింగ్‌లో పెట్టారు ఆరోగ్య ఆసరాను పూర్తిగా ఎత్తివేశారు వైద్యంకోసం అప్పులు పాలు అయ్యే పరిస్థితి ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడంలేదు ప్రభుత్వం రంగంలో వైయస్సార్‌సీపీ తీసుకొచ్చిన కాలేజీలను చంద్రబాబు అమ్మేయడానికి ప్రయత్నిస్తున్నాడు:

**మనకూ టైం వస్తుంది.. వాళ్లకు సినిమా చూపిస్తాం**

కొత్తగా మూడు పోర్టులు నిర్మాణం ప్రారంభించాం శ్రీకాకుళంలో మూలపేట పోర్టు నిర్మాణాన్ని జోరుగా ముందుకు తీసుకెళ్లాం ఇప్పుడు ఆమూడు పోర్టులను కమీషన్లకోసం అమ్మేసేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టాడు ట్రైబల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథాన నడిపించాం ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీలు, ట్రైబల్ యూనివర్శిటీ, మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రులు పెట్టాం బోగాపురం ఎయిర్‌పోర్టుకు గత చంద్రబాబు హయాంలో అనుమతులు లేవు, భూసేకరణ లేదు మనం అన్నీచేసి 30శాతం పనులు చేశాం రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా అభివృద్ధి పనులు కేవలం వైయస్సార్‌సీపీ హయాంలోనే జరిగాయి ఈరోజు ఇవన్నీ నాశనం అయిపోతున్నాయి వ్యవస్థలను చంద్రబాబు నాశనం చేస్తున్నాడు ప్రజలను వెన్నుపోటు పొడిచాడు ఎవరూ ప్రశ్నించకూడదని భయానక పరిస్థితులను తీసుకు వచ్చాడు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడు ఎవరైనా గొంతు విప్పితే వారిని అణచివేయాలని చూస్తున్నాడు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తప్పుడు కేసులు పెడుతున్నారు తప్పుడు సాక్ష్యాలు, తప్పుడు వాంగ్మూలాలు సృష్టిస్తున్నారు గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదు పార్టీలో చురుగ్గా ఉన్న వ్యక్తులపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు ప్రతి కార్యకర్త కష్టాన్నీ చూస్తున్నాను జగన్ 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది కోవిడ్ కారణంగా ఐదేళ్లపాలనలో అనుకున్నంతమేర సరిగ్గా చేయలేకపోయాం ఇవాళ మీ కష్టాలను చూస్తున్నాను రేపు కచ్చితంగా వై?ఎస్సార్‌సీపీకి కార్యకర్తే నంబర్ ఒన్ అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి కొడతానంటే.. కొట్టమనండి కాని, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి కాని, ఆ అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం రిటైర్డ్ అయిన వారినీ లాక్కుని వస్తాం దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం మనకూ టైం వస్తుంది చంద్రబాబు నాటిని విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి చంద్రబాబు దుర్మార్గపు పాలనవల్ల తీవ్రంగా ఇబ్బంది పడ్డవారి కథలు వింటే చాలా ఆవేదన కలుగుతోంది మహిళలను అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతున్నారు ఇలా కేసులు మీదు కేసులు పెడుతన్నారు వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారు దళితుడైన ఎంపీ నందిగం సురేష్ విషయంలోనే ఇలాగే దారుణాలు చేస్తున్నారు సుమారు నెలన్నరకుపైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ కేసుపెట్టి జైల్లో వేశారు తనను, తన కుటుంబ సభ్యులను తిడితే, ఎందుకు తిట్టావన్నందుకు తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు చంద్రబాబు ఇవాళ నాటిన విత్తనం రేపు మహావృక్షం అవుతుందని మరిచిపోవద్దు రాబోయే రోజుల్లో ప్రజల తరఫున గట్టిగా పోరాటాలు చేద్దాం వచ్చేది మన ప్రభుత్వమే మంచి రోజులు కచ్చితంగా వస్తాయి

## రేషన్ స్థానంలో నగదు బదిలీ

-మొదటిపేజీ తరువాయి

రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు. రేషన్ స్థానంలో నగదు బదిలీ ప్రవేశ పెడితే ఎలా ఉంటుందనే దానిపై చర్చించారు. పొగాకు రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా శ్రీశైలం అభివృద్ధిపై మంత్రులతో సమాలోచనలు జరిపారు.

**కేబినెట్ నిర్ణయాలు ఇవే..**

సౌర విద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం. త్వరలోనే విద్యుత్ ఇంధన వనరుల కేంద్రంగా మారనున్న అనంతపురం

వివిధ పర్యాటక ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం.. టూరిజం పాలసీకి అనుగుణంగానే వీరికి ప్రోత్సాహకాలు

డైకిన్ ఏసీ తయారీ సంస్థకు శ్రీసిటీలో విస్తరణకు అనుమతి

ప్రాజెక్టు వయబిలిటి దృష్టిలో ఉంచుకొని తిరిగి 500 ఎకరాలు కేటాయింపు

అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా న్యాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం. 20 శాతం సీట్లు ఏపీ విద్యార్థులకు కేటాయించేలా రిజర్వేషన్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏలూరు వద్ద ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రాన్ని రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామకం కోసం చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం ఏపీ రిజిస్ట్రేషన్ చట్టం 22ఏ నిషేధ జాబితాలోని ఆస్తుల అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దుతో పాటు ఫీజు మినహాయింపునకు కేబినెట్ ఆమోదం కడప జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ కి 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ సత్యసాయి జిల్లాలో అదానీ గ్రీన్ ఎనర్జీ 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు భూ కేటాయింపు చేసేందుకు ఆమోదం నెల్లూరు జిల్లా ముత్తుకూరులో 615 ఎకరాల భూమి పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఏపీఐఐసీకి ఉచితంగా బదలాయించేందుకు అంగీకారం రాజకీయ కక్షతో హత్యకు గురైన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం చిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్ నుంచి కొన్ని మండలాలు అన్నమయ్య జిల్లాలో కలిపేందుకు కేబినెట్ ఆమోదం

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రాజక్టు కోసం ఐబీఎం, టీసీఎస్‌లతో ఏపీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలకు కేబినెట్ ఆమోదం

రవాణా వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ తగ్గించేందుకు ఏపీ మోటారు వాహనాల చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం

## ఏపీలో విద్యాసంస్కరణలపై దేశ వ్యాప్తంగా చర్చ

-మొదటిపేజీ తరువాయి

విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం పట్టుదలతో ముందుకు సాగుతామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తల్లిదండ్రులు తలెత్తుకొని తిరిగేలా చేశారని సంతోషం వ్యక్తం చేశారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్య సాధన కోసం కసి, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. అనేక సవాళ్లు ఉన్నప్పటికీ విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నట్టు మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు.

## వంద రోజులుగా జైల్లోనే వంశీమోహన్ రాజకీయాలకు గుడ్ బై

**విజయవాడ :** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఇప్పట్లో జైలు నుంచి బయటపడే అవకాశం కనిపించడం లేదు. ఆయనపై వరుస పెట్టి కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఒక కేసులో బెయిల్ లభిస్తే.. మరో కేసు నమోదు చేస్తున్నారు. దీంతో వల్లభనేని వంశీ మోహన్ రిమాండ్ ఖైదీగానే ఉండిపోవాల్సి వస్తోంది. మరోవైపు ఆయన ఆరోగ్యం క్షీణిస్తోంది. శ్వాస తీసుకోవడానికి కూడా ఆయన ఇబ్బంది పడుతున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వల్లభనేని వంశీ మోహన్ పరిస్థితిని తలచుకొని ఆయన అభిమానులు బాధపడుతున్నారు. అదే సమయంలో వల్లభనేని వంశీ మోహన్ రాజకీయంగా తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిణామాలను తలచుకొని ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా రాజకీయాల విషయంలో కీలక నిర్ణయానికి వచ్చారు. బెయిల్ లభించిన వెంటనే ఆయన ఓ ప్రకటన చేయడానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆ కామెంట్స్ పై పశ్చాత్తాపం.. గన్నవరం నియోజకవర్గం నుంచి వరుసగా రెండుసార్లు టిడిపి అభ్యర్థిగా గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. 2014లో తొలిసారిగా గన్నవరం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2019లో రెండోసారి ఆయనకే ఛాన్స్ ఇచ్చారు చంద్రబాబు. జగన్ ప్రభంజనంలో సైతం వల్లభనేని వంశీ మోహన్ టిడిపి అభ్యర్థిగా గెలిచారు. అయితే గెలిచిన కొద్ది రోజులకే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. చంద్రబాబుతో పాటు లోకేష్ పై నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేసేవారు. ఆ వ్యాఖ్యల వెనుక జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహం ఉందన్నది బహిరంగ రహస్యం. అయితే ఇప్పుడు దానికి మూల్యం చెల్లించుకుంటున్నారు వల్లభనేని వంశీ మోహన్. సుమారుగా 100 రోజులపాటు జైల్లో ఉండి అనారోగ్యానికి గురయ్యారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో న్యాయ సాయం అందడం లేదని ఆవేదనతో ఉన్నట్లు సమాచారం. పార్టీ కోసం తన వ్యక్తిగతంగా దెబ్బతిన్నానని.. నాడు తాను ఆ వ్యాఖ్యలు చేసి ఉండకూడదని ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నట్లు తెలుస్తోంది. గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి, అక్కడ పనిచేస్తున్న సత్య వర్ధన్ అనే వ్యక్తి కిడ్నాప్ వంటి కేసులు నమోదు చేశారు ఏపీ పోలీసులు. ఫిబ్రవరి 13న హైదరాబాదులో వల్లభనేని వంశీ మోహన్ ను అరెస్టు చేశారు. అప్పటినుంచి కేసు మీద కేసులు పెడుతూనే ఉన్నారు. మొత్తం ఆరు కేసులు పెట్టారు. అందులో ఐదు కేసుల్లో బెయిల్ లభించింది. అయితే ఇంతలో నకిలీ ఇళ్లపట్టాలకు సంబంధించి కేసు నమోదు చేశారు. దీంతో ఆయన రిమాండ్ మరో రెండు వారాలపాటు పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. అయితే వల్లభనేని వంశీ మోహన్ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆశించిన స్థాయిలో సాయం అందడం లేదు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపంతో ఉన్నట్లు తెలుస్తోంది. లాయర్లతో వంశీ మోహన్ భార్య స్వయంగా మాట్లాడుతూ సమన్వయం చేసుకుంటున్నారు. పార్టీ కోసం ఇంత చేస్తే.. అధినేత జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడంపై వల్లభనేని వంశీ మోహన్ ఆవేదనతో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గన్నవరం విషయంలో జగన్మోహన్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను దుట్టా రామచంద్ర రావు కుమార్తెకు అప్పగిస్తారని తెలుస్తోంది. ఈ నిర్ణయంతో వల్లభనేని వంశీ మోహన్ లో మరింత మనస్థాపం పెరిగినట్లు సమాచారం. తనకు మాట మాత్రం చెప్పకుండా నియోజకవర్గ బాధ్యతలు వేరొకరికి ఎలా అప్పగిస్తారని లోలోపల బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అందుకే బెయిల్ పై విడుదలైన వెంటనే ఒక ప్రకటన జారీ చేయాలని వంశీ నిర్ణయించుకున్నట్లు సమాచారం. రెండుసార్లు తెలుగుదేశం పార్టీ గుర్తుపై గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి తన ప్రభావాన్ని కోల్పోయారు. తన ఈ పరిస్థితికి జగన్మోహన్ రెడ్డి తీరు కారణమని వల్లభనేని వంశీ మోహన్ ఆరోపించే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికైతే వల్లభనేని వంశీ మోహన్ లో రియలైజేషన్ కనిపిస్తోంది. తీవ్ర నిర్ణయం దిశగా ఆయన ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# మహానాడుకు జూనియర్...

**కడప :** తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు సమయం ఆసన్నం అవుతోంది. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు మహానాడు కడపలో జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించారు. ప్రధానంగా కమిటీలు ఏర్పాటు చేశారు. భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు ఇది. అందుకే ఘనంగా నిర్వహించాలని ప్లాన్ చేశారు. అయితే ఈసారి చేసే రాజకీయ తీర్మానాలు కీలకంగా మారనున్నాయి. మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీ మనుగడ సాధించేలా కీలక నిర్ణయాలు తీసుకొనున్నారు. ముఖ్యంగా నందమూరి కుటుంబ సభ్యులను మహానాడులో భాగస్వామ్యం చేయనున్నారు. ఈసారి మహానాడుకు జూనియర్ ఎన్టీఆర్ ను పిలవాలని నిర్ణయం పార్టీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.తెలుగుదేశం పార్టీకి మహానాడు పండుగ లాంటిది. ఆ పార్టీ ఆవిర్భావము నుంచి నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఎన్టీఆర్ మరణానంతరం కూడా ఆయన జయంతి నాడు మహానాడు ను నిర్వహిస్తూ వచ్చారు. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కడప జిల్లాలో మహానాడు ను నిర్వహించాలని నిర్ణయం తీసుకోనున్నారు. అయితే ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు కడప జిల్లాలో మహానాడు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా మహానాడు నిర్వహించాలని టిడిపి హై కమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కడపలో మహానాడు కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్య నేతలు హాజరు కానున్నారు.మరోవైపు నందమూరి హీరోలను భాగస్వాములను చేయాలని టిడిపి హై కమాండ్ భావిస్తోంది. అందులో భాగంగా చాలా కాలంగా పార్టీ వ్యవహారాలకు, కుటుంబ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న జూనియర్ ఎన్టీఆర్ ను మహానాడుకు ఆహ్వానించాలని నిర్ణయించినట్లు సమాచారం. అందుకు సంబంధించి నందమూరి బాలయ్య చొరవ తీసుకున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 2009 ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం జూనియర్ ఎన్టీఆర్ ప్రచారం చేశారు.

# ఆర్టీసీ బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచాలి





- : చెత్త వేసే షాపులపై జరిమానాలు వసూలు చేయాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : అనంతపురం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

**అంకుశం న్యూస్ అనంతపురం, మే 20 :** ఆర్టీసీ బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేసే షాపులపై జరిమానాలు ఖచ్చితంగా వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను జిల్లా ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ ఆవరణంలో ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయడంతో జిల్లా కలెక్టర్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. డస్ట్ బిన్లలో వేయకుండా చెత్తను బయట పడేస్తున్నారని, పరిశుభ్రత చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బస్టాండ్ లో అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. స్టాల్స్ ఎదుట డస్ట్ బిన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. స్టాల్స్ ఎదుట డస్ట్ బిన్స్ లేకపోవడంతో వారి నుంచి జరిమానాలను వసూలు చేయాలన్నారు. బస్టాండ్ ఆవరణంలోని రెండు షాపులపై 25 వేల రూపాయల చొప్పున జరిమానా విధించి వసూలు చేయాలని, అప్పటివరకు రెండు షాప్ లను మూసివేయించాలన్నారు. బస్టాండ్ ఆవరణంలోనూ, ప్రతి స్టాల్ ముందు కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎవరు కూడా బయట చెత్త వేయకుండా చూడాలన్నారు. డ్రైనేజ్ ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా చూసుకోవాలన్నారు. బస్సులు నిలిపే ఫ్లాట్ ఫార్మ్ల వద్ద నేమ్ బోర్డ్స్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్ ఆవరణంలో ఉన్న గుంతలను పూడ్చి సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు కూడా అనునిత్యం శుభ్రం చేస్తూ ఉండాలన్నారు. ఈ సందర్భంగా స్వీపర్లతో మాట్లాడుతూ వారి విధులు నిర్వహించే తీరుపై ఆరా తీశారు. ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

- ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిపో మేనేజర్ నాగభూపాల్, స్టేషన్ మేనేజర్ మూర్తి, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుంది






- అనంతపురం మినీ మహానాడులో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- అనంతలోఘనంగా మినీ మహానాడు..
- ఇక్కడ గ్రూపులకు తావులేదు.. కార్యకర్త దగ్గరి నుంచి నావరకు అంతా ఒక్కటే
- మన పాలనపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది.. ఎంపీ అంబికా

**అంకుశం న్యూస్ అనంతపురం మే 20:** అనంతపురం జిల్లా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకి తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎవరు అధైర్య పడవద్దని అనంతపురం శాసనసభ్యుడు దగ్గుబాటి ప్రసాద్ అన్నారుటికెట్ సాధించిన 40 రోజుల్లో 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న నాయకున్ని ఓడించామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మంగళవారం నగరంలోని కమ్మ భవన్ లో మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అబ్జర్వర్ లక్ష్మీనారాయణతో పాటు అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భారీ స్థాయిలో కార్యకర్తలు తరలిరావడంతో కమ్మభవన్ మొత్తం జనంతో నిండిపోయింది. బయట కూడా భారీ స్థాయిలో కార్యకర్తలు నిల్చుని కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గత రెండు సంవత్సరాలలో చనిపోయినా కార్యకర్తలకు నివాళులర్పించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు తర్వాత తెలుగుదేశం పార్టీ ఉంటుందా లేదా అన్న కామెంట్స్ దగ్గర నుంచి 164 స్థానాలతో విజయం సాధించి వైసీపీని నేలమట్టం చేసిందన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అన్నారు. పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్కరికి అన్యాయం జరగదని కచ్చితంగా న్యాయం చేస్తామని అన్నారు. కోటి సభ్యత్వాలతో దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనన్ని సభ్యత్వాల రికార్డును సాధించారన్నారు. కేవలం వంద రూపాయలు కడితే 5లక్షల భీమా సౌకర్యం కల్పించారన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో మరణించిన 5మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి 5లక్షల వరకు సాయం అందిందన్నారు.

**గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి**



గత ఐదేళ్లలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే దగ్గపాటి అన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అనంతపురం జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. ఇటు రాప్తాడు, అటు అనంతపురంలో ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నా గత ఐదేళ్లలో రుద్రంపేట రోడ్డు పూర్తి చేయాలేకపోయారన్నారు. అది నేను ఎమ్మెల్యే అయ్యాకనే చేశానన్నారు. అందుకే ఈ 11 నెలల కాలంలోనే 165 మందికి రెండు కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు వివరించారు. అనంతపురంలో ఇప్పటికే 35 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని, మరో 30 కోట్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ 750కోట్లతో నిర్మిస్తామన్నారు. నడిమి వంకకు ప్రొటెక్షన్ వాల్ 80కోట్లతో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డును నగర సమీపంలో మరో ప్రాంతానికి తరలిస్తామని ఇందుకు అనుమతులు కూడా వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను సరి చేస్తూ.. ఇప్పటికే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి చేశామన్నారు. వచ్చే నెలలో ప్రతి రైతుకు 20వేల రూపాయలు అన్నదాత సుఖీభవ కింద సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అమ్మకు వందనం కింద 15వేల ఆర్థిక సాయం, ఆగష్టు 15నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తారన్నారు. అనంతపురం పలు అంశాలను తీర్మానించారు. అనంతపురం నగరానికి దూరంగా డంపింగ్ యార్డ్ ను తరలించుట, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, మరువంక నడిమి వంక లకు సైడ్ వాల్స్ ఏర్పాటు, అనంతపురం నగరానికి ఎలక్ట్రికల్ సిటి బస్సుల కోసం ప్రతిపాదనలు పంపించారని తెలిపారు. బీసీ భవన్, కాపు భవన్, వైశ్య భవన్, పద్మశాలి భవన్, ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ భవన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

మన పాలనపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది.. ఎంపీ అంబికా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోందని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. మంత్రి నారా లోకేష్ దావోస్ వెళ్లి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెచ్చి.. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీరుస్తున్నారన్నారు. గుత్తి మండలంలో 22వేల కోట్లతో రెన్యూ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని.. దీని ద్వారా 1500మందికి ఉద్యోగాలొస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి.. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కారులో రాష్ట్రంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయన్నారు. కడపలో జరిగే మహానాడుకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున హాజరై.. విజయంవంతం చేయాలని ఎంపీ అంబికా పిలుపునిచ్చారు..

# శ్రీ హనుమాన్ శోభాయాత్ర, విజయవంతం చేయండి

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 20:** స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యాలయము నందు 22. 5 .2025 తేదీ గురువారం, జరగబోయే, శ్రీ హనుమాన్ శోభ యాత్ర కరపత్రములు విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి పులిచెర్ల వేణుగోపాల్ మాట్లాడుతూ, హిందూ ధార్మిక సంస్థలు, కుల సంఘ కమిటీలు, దేవాలయ కమిటీలు భజన సంఘాలు మరియు హిందూ బంధువులు అందరూ జరగబోయే శోభాయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోలిశెట్టి వెంగముని, జిల్లా బజరంగ్ దళ్ సంయోజక్ ఎన్. మురళి మోహన్ రెడ్డి. ప్రఖండ కార్యదర్శి దేవరకొండ రామానుజులు, RSS ఖండ ఉపాధ్యాయ ప్రముఖ అన్నం అరవిందు, బండ్ల పల్లి నారాయణమూర్తి మొదలైన వారు పాల్గొన్నారు



## ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెగ్యులారిటీ పనులపై దృష్టి పెట్టాలి

ఎంపీడీవోలు సక్రమంగా పనిచేయకపోతే శాఖాపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుంది

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మే 20:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోప్రభుత్వం ప్రవేశపెట్టిన రెగ్యులారిటీ పనులపై ఆయా మండలాల ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి పెట్టాలి అని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని PGRS సమావేశ మందిరంలోజిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలతో, డిప్యూటీ ఎంపీడీవోలతో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మండల స్థాయిలో జరిగే అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, Dwma PD విజయేంద్రప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ఎస్సి మల్లికార్జునప్ప, గ్రామ ,వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవ కార్యక్రమం ప్రతి నెల 3వ శనివారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు జూన్ నెల స్వచ్ఛ ఆంధ్ర థీమ్ కాన్సెప్ట్ “నీరు-మీరు”. అన్ని భవనాలు మరియు బహిరంగ ప్రదేశాలలో ఉన్న నీటి సేకరణ నిర్మాణాలను శుభ్రపరచడంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నీటి సేకరణను ఉపయోగించుకోవడానికి ఈ మూడు వారాలు ప్రణాళిక వేయండి.నీటి సంరక్షణ మరియు వర్షపు నీటి సేకరణ నిర్మాణాలు మరియు భూగర్భ జల వినియోగం, సమీక్షించారు,. ఇంటింటికి చెత్త సేకరణకు పంచాయతీ సేవలు వేగవంతం చేయాలి ఇంటింటికి చెత్త సేకరణ 100% ఉండాలి.లేపాక్షి, హిందూపూర్, రోళ్ల, అగలి, నల్లమడ, తనకల్లు మరియు కొత్తచెరువు మండలాలు ఇంటింటికి చెత్త సేకరణను సేకరించడంలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి. పంచాయతీ కార్యదర్శి కార్యకలాపాలు మరియు క్షేత్ర స్థాయిలో పనులను %వీణూ%లు పర్యవేక్షించాలి. పై కార్యక్రమాలలో అమలలో ఎంపీడీవోలు నిర్లక్ష్యంగా వహిస్తే వారిని అటువంటి వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి పైపులు లీకేజీ జరగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని తెలిపారు.100 శాతం SWPC షెడ్లు పూర్తిచేయాలని తెలిపారు.

SWPC కార్యాచరణ పనులపై సంబంధిత ఎమ్మార్వోలతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు, జిల్లాలో ఎక్కడ కూడా ఈ ఆటో, ట్రై సైకిల్లు. ట్రాక్టర్లు, చెత్త రవాణా కు ఉపయోగించే పరికరాలు నిరుపయోగంగా ఉండకూడదు. వెంటనే మరమ్మత్తులు పనులు చేపట్టాలి. క్లాప్ మిత్ర గ్రూపులు నియమించుకోవాలి. లేపాక్షి, ,హిందూపూర్, రొల్లా, అగలి మరియు చిలమత్తూరు మండలాలు చెత్తను వేరు చేయడంలో చాలా వెనకబడి ఉన్నారని తెలిపారు

## నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి నియోజకవర్గ మినీ మహానాడు

జై తెలుగుదేశం నినాదాలతో మారుమ్రోగిన అనపర్తి నియోజకవర్గం

బలభద్రపురం ఎమ్ ఎస్ ఆర్ ప్రాంగణాన్ని పసుపుమయం చేసిన తెలుగు తమ్ముళ్ళు





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 20:** జోహార్ ఎన్ టి ఆర్, జై చంద్రబాబు, జై లోకేష్, జైజై నల్లమిల్లి అంటూ నినదించిన నియోజకవర్గ పసుపు సైన్యం నియోజకవర్గం నలుమూలల నుండి వెల్లువలా తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సాహ భరితంగా జరిగిన అనపర్తి నియోజకవర్గ మహానాడు మహానాడుకి సన్నాహక సభగా బలభద్రపురం MSR ఫంక్షన్ హాలు నందు అనపర్తి నియోజకవర్గం మహానాడు నిర్వహించిన టిడిపి కార్యకర్తలకు అండగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీని వేనోళ్ళ పొగిడిన టిడిపి నాయకులు 27 నుండి జరుగబోయే మహానాడుకి అనపర్తి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్ళాలని సభలో తీర్మానం చేసారు.

## టిడిపి కార్యకర్త వెంకటేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలింపు

సొంత ఖర్చులతో వైద్య చికిత్సలు అందించేలా ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవ



**అంకుశం న్యూస్ అనంతపురం మే 20:** అనంతపురం నగరంలోని కమ్మ భవన్ లో జరిగిన అర్బన్ నియోజకవర్గ మినీ మహానాడులో ఆత్మహత్యాయత్నం చేసిన టిడిపి కార్యకర్త వెంకటేష్ ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పరామర్శించారు. మంగళవారం మధ్యాహ్నం మహానాడు జరుగుతుండగా ఎస్సీ సెల్ విభాగానికి చెందిన వెంకటేష్ క్షణికావేశంలో విష ద్రావకం తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. వెంటనే ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవ తీసుకుని ఆయన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సలు అనంతరం సవేరా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మహానాడు కార్యక్రమం పూర్తి అయిన తర్వాత ప్రభుత్వాసుపత్రికి, అలాగే సవేరా ఆసుపత్రికి వెళ్లి వెంకటేష్ ను పరామర్శించారు. ఎందుకు ఈ సంఘటన జరిగిందన్న వివరాలు ఆరా తీశారు. అలాగే వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి గురించి కూడా వైద్యులునడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. వెంకటేష్ భార్యను ఆయన ఓదార్చారు. ఆందోళన చెందవద్దని పూర్తి వైద్య ఖర్చులు తానే భరిస్తానని వెంకటేష్ ఆరోగ్యంగా వచ్చిన తర్వాత అన్ని అంశాలు మాట్లాడుదామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం





- సెంట్రలో నియోజవర్గ అభివృద్ధి కోసం త్వరలో సీఎం చంద్రబాబు కలవనున్నాము :
-ఎంపి కేశినేని శివనాథ్
-సెంట్రల్ నియోజకవర్గం మినీ మహానాడు
-ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎంపి కేశినేని, ఎమ్మెల్యే బొండా, పార్టీ శ్రేణులు

**అంకుశం ప్రతినిధి విజయవాడ: మే 20 :** సెంట్రల్ నియోజకవర్గంలో ఎప్పటి నుంచో పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు మహానాడు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి సీఎం చంద్రబాబునాయుడు కలవనున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి టిడిపి మినీ మహానాడు కార్యక్రమం మంగళవారం సింగ్ నగర్ లోని షాదీఖానాలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సెంట్రల్ నియోజకవర్గం లో డివిజన్ ఇన్చార్లు, అనుబంధ సంఘ నాయకుల పేర్లు ప్రకటించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఎంపి కేశినేని శివనాథ్ ఆ తీర్మానాలకు ఆమోదం తెలపటంతో పాటు,సెంట్రల్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు, ఇన్చార్లు, ప్రధానకార్యదర్శులు,అనుబంధ సంఘాల నాయకులకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు ఎమ్మెల్యే బొండా ఉమా నేతృత్వంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో అంతకు మించిన అభివృద్ధి జరగబోతుందన్నారు. సింగ్ నగర్ ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు మరో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టేందుకు ఎమ్మెల్యే బొండా తో కలిసి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గుణదల దగ్గర ఉలవచారు వంతెన దగ్గర ఆగిపోయిన 1 నెంబర్ ఆర్వోయుబి, డాన్ బోస్కో స్కూల్ దగ్గర 316 నెంబర్ ఆర్.వో.బి పనులకి సంబంధించి రైల్వే బోర్డ్ అనుమతి సాధించినట్లు తెలిపారు. ఈ విషయాలపై ఈ సీఎం చంద్రబాబు నాయుడు తో మాట్లాడి పనులు వేగవంతం చేసేందుకు మహానాడు తర్వాత కలవనున్నట్లు తెలిపారు. టిడిపి పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందన్నారు. ప్రజల సంక్షేమం ఓ వైపు..మరోవైపు రాష్ట్ర అభివృద్ధి తో తనదైన ముద్ర వేసుకుంటుందన్నారు. రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని కొనియాడారు

# విద్యుత్ పొదుపు దేశ ప్రగతికి మలుపు

- పుట్టపర్తిని గ్రీన్ ఎనర్జీ సిటీగా మార్చడమే ధ్యేయం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,





**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి మే 20:** ప్రతి ఇంటి పైకప్పు పై ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ రూప్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ బిల్లులు బాగా తగ్గించుకోవచ్చునని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి లోని సాయి ఆరామ్ లో మంగళవారం సత్యసాయిజిల్లా విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ చేతన్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఎస్ ఈ సంపత్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం వల్ల ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకుంటే విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా విద్యుత్ బిల్లులు కూడా తగ్గించుకోవచ్చని సూచించారు. విద్యుత్ వినియోగం ఎక్కువ ఉండడం వల్ల ప్రభుత్వానికి విద్యుత్ కొనుగోలు కూడా తప్పనిసరి అయిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుని విద్యుత్తు ఉత్పత్తి చేసుకుంటే అలాంటి వారికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ ఇచ్చే అవకాశం ఉందన్నారు. ఒక కిలో వాల్ ఏర్పాటు చేసుకుంటే 120 యూనిట్లు కు కలిపి ప్రస్తుతం మనకు వస్తున్న విద్యుత్ బిల్లు ?1000 అయితే సోలార్ ఏర్పాటు చేసుకున్న తర్వాత 338 రూపాయలు బిల్లు మాత్రమే వస్తుందన్నారు. ఇలా 2 కిలో వాళ్లకు 240 యూనిట్లకు వచ్చే బిల్లు 2000 వస్తే సోలార్ ఏర్పాటు చేసుకున్న తర్వాత 333 బిల్లు మాత్రమే వస్తుందని తెలిపారు. మూడు కిలో వాల్ కు 360 యూనిట్లు అయితే వాటికి వచ్చే విద్యుత్ బిల్లు 2500 వస్తుందన్నారు సోలార్ ఏర్పాటు చేసుకున్న తర్వాత అదే యూనిట్కు 293 బిల్లు మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. ఏడాదికి మొత్తం ఆదా 120 యూనిట్లకు 8000 వరకు ,240 యూనిట్లకు 20,000 , 360 యూనిట్లకు 32,400 ఒక్కొక్క వినియోగానికి బిల్లు ఆదా అవుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక కిలోవాల్ కు 120 యూనిట్లకు రూ.30,000 రెండు కిలోవాల్ కు 240 యూనిట్లకు రూ.50,000 3 కిలోవాల్ కు 360 యూనిట్లకు కలిపి రూ. 78 000 ప్రభుత్వ రాయితీ ఇస్తుందని వెల్లడించారు.
కరెంట్ వినియోగాన్ని ఆదా చేసినప్పుడే రాష్ట్ర ప్రగతి మరింత అభివృద్ధి చెందే అవకాశం కూడా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పైకప్పు పై సోలార్ గ్రూప్ టాప్ ఏర్పాటు తో విద్యుత్ ఉత్పత్తి చేసుకొని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా ప్రజలు ఇంటిపై సోలార్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తిని చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారులు స్థానిక కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు ,కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## చెల్లూరు లో బైక్ పై వీధి వీధి ఎమ్మెల్యే వేగుళ్ళపర్యటన



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 20:** రాయవరం మండలం చెల్లూరు గ్రామంలో రోడ్లు, డ్రైన్లు నిర్మాణం కు అధికారులు ఇచ్చిన అంచనా ప్రతిపాదనలను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరిశీలించారు. సోమవారం ఆయన గ్రామంలో ఆకస్మిక పర్యటించారు. యర్రమట్టిపురం, కృష్ణమ్మ చెరువు, ఆంజనేయ నగర్, తూర్పు పేట, తన్నేడివారి వీధి లలో బైక్ పై తిరిగి వీధి వీధిని తనిఖీ చేశారు. ఎక్కడెక్కడ రోడ్డు, డ్రైన్లు అవసరమో స్వయంగా పరిశీలించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.యస్ నిధులతో అత్యవసరమైన చోట రోడ్లు, డ్రైన్లు వెంటనే నిర్మించాలని అధికారులను ఎమ్మెల్యే వేగుళ్ళ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నూని ఏసుబాబు, చెల్లూరు గ్రామశాఖ అధ్యక్షులు చుండ్రు రాజు, మోరంపూడి రాజ్ కుమార్, దేవు శ్రీను, దంగేటి సత్యనారాయణ, కురుపూడి రాజు, పసల విధ్యాధర్, మురకొండ విజయదుర్గారావు, బవిరిశెట్టి అప్పారావు, కొప్పిశెట్టి సత్యనారాయణ, కాదా శ్రీను, మామిడిశెట్టి రామకృష్ణ, మండల ఇంజనీరింగ్ అధికారి, మండల పి.ఆర్.ఒ., ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే పరిటాల సునీత మేనకోడలుకు

## అమెరికాలోని వాషు యూనివర్శిటీలో సీటు





అమెరికాలోని ఎస్.ఎల్. యూనివర్సిటీ, బీబీఏలో 96% మార్కులు
ఈశా చౌదరి ప్రతిభను ప్రసంశించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం మే 20:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మేనకోడలు ఈశా చౌదరికి అమెరికాలో టాప్ యూనివర్శిటీల్లో ఒకటైన వాషింగ్టన్ యూనివర్శిటీలో సీటు దక్కింది. ఎమ్మెల్యే సునీత సోదరుడు ధర్మవరపు మురళీ కుమార్తె ఈశా చౌదరి మొదటి నుంచి అత్యుత్తమ ప్రతిభ చూపుతూ ఇప్పుడు అమెరికాలో కూడా సత్తా చాటుతున్నారు. ఇంటర్ వరకు బెంగళూరులోని ఇండస్ స్కూల్లో చదివి మంచి మార్కులు సాధించారు. అనంతరం అండర్ గ్రాడ్యుయేట్స్ కోసం అమెరికాలోని ఎస్.ఎల్. యూనివర్సిటీలో బీబీఏలో చేరారు. అక్కడ 8 సెమిస్టర్లలో 96శాతం మార్కులతో యూనివర్సిటీలో గోల్డ్ హానర్స్ గా నిలిచారు. తరువాత ఎంఎస్ కి బిజినెస్ అనలిటిక్స్ లో మిస్సోరి సెయింట్ లూస్ స్టేట్ లోని వాషింగ్టన్ యూనివర్సిటీలో సీటు సంపాదించారు. అమెరికాలోని బిజినెస్ యూనివర్సిటీలలో టాప్ టెన్ గా ఉన్న యూనివర్సిటీల్లో వాషింగ్టన్ యూనివర్శిటీ కూడా ఒకటి. ఇక్కడ సీటు వచ్చినందుకు ధర్మవరపు మురళీ, ధనలక్ష్మి దంపతులతో పాటు వారి కుటుంబసభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ఈశా చౌదరిని అభినందించారు. ఈశా మొదటి నుండి చదువులో చురుగ్గా ఉంటోందని..



ఎక్కడ చదివినా అక్కడ టాపర్ గా నిలుస్తోందన్నారు. ఇప్పుడు అమెరికాలో ప్రఖ్యాత యూనివర్శిటీలో సీటు దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ మంచి పేరు తీసుకొచ్చే స్థాయికి వెళ్లాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు...

## వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణ ధర్మకర్త పెండ్యాల ను అభినందించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి మే 20 అంకుశం న్యూస్:** నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని భక్తులు ఇలవేల్పుగా భావించి మొక్కులు తీర్చుకుంటుంటారు. అటువంటి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులందరికీ నిత్యం దర్శనం చేసుకునేందుకు ఎన్నో వ్యయ ప్రయాసాలతో దేవస్థానాన్ని నిర్మించిన ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ రావు ను దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి లు అభినందించారు. వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో దేవస్థానంలో శుభకార్యాలు జరుపుకునేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారని పెండ్యాల సూర్యనారాయణరావును కొనియాడారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బైరెడ్డి, దారపనేని లకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## దేశం ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉన్న దళిత, గిరిజనుల పైన దాడులు ఎక్కువే

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం లో దళిత, గిరిజనులపై దాడులు
ఇలాగే అయితే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం.
శివశంకర్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు



**అంకుశం న్యూస్ అనంతపూర్ మే 20:** అనంతపురం జిల్లాలో రోజు రోజుకు అగ్రకులాల దురహంకారానికి అమాయక దళిత, గిరిజనులు దాడులకు గురవుతున్న పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని శివశంకర్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం మండిపడ్డారు ముఖ్యంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ పాలవాయి, చాపిరి తండా గ్రామాలకు చెందిన అమాయక గిరిజనులపై కులం పేరుతో దూషించి దాడులకు పాల్పడగా అలాగే బ్రహ్మసముద్రం మండలం కుర్లకుంట గ్రామంలో దళిత మహిళలపై దాడులు జరిగిన ఇప్పటివరకు చాలా ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదైన నిందితుల అరెస్ట్ చేయడంలో కళ్యాణదుర్గం సబ్ డివిజన్ పోలీసు వారు నిర్లక్ష్యం వహిస్తున్నారని బాధితులు తీవ్ర రక్త గాయాలై ఆసుపత్రిలో రోజులకొద్దీ చికిత్స పొందుతున్న అటువంటి సమయంలో కూడా కనీసం బాధితులకు అండగా ఉండాల్సిన పోలీసులే బాధితులకు అన్యాయం చేస్తున్నారని దాడి జరిగి వారాలు, వారాలు గడిచిన కేసులు నమోదు చేయడం లేదని వీటిని అన్నిటి పైన పోలీస్ యంత్రాంగం తక్షణ స్పందించి నిందితుల పైన చర్యలు తీసుకోవాలని అట్రాసిటీ కేసులు నమోదైన నిందితులను తక్షణం విచారించి రిమాండ్ కు తరలించి బాధ్యత కుటుంబాలకు అండగా నిలబడాలని లేనిపక్షంలో త్వరలో రాష్ట్ర, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను హైకోర్టును ఆశ్రయించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని వారు తెలిపారు ఈ సమావేశంలో గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం నాయకులు మనోజ్ కుమార్, ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంత మౌలిక సదుపాయాల దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మరో అడుగు....



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 20:** ధర్మవరం మండల పరిధిలోని నేలకోట గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు బోరు పనులను నియోజకవర్గ ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, ధర్మవరం రూరల్ మండలంలోని నెలకోట గ్రామంలో ఎప్పటి నుంచో ఉన్న మంచినీటి కొరతకు శాశ్వత పరిష్కారం లభించనుంది అని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి గ్రామంలో బోరు పనులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. గ్రామ ప్రజలు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను గుర్తించి, తక్షణమే స్పందించిన ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంబంధిత అధికారులను ఆదేశించడంతో బోరు వేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు, హరీశ్ బాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ విద్యుత్ యోజన (%=ఞూూ%) ద్వారా గ్రామాల్లో 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనులను కూడా హరీశ్ బాబు సమీక్షించారు. విద్యుత్ లైన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు, పునర్నిర్మాణ పనుల పురోగతిని అధికారులచే తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు గృహ వినియోగానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించబడుతుంది అని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించేందుకు, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నేలకోట రాము, బిల్లే శ్రీనివాసులు, సుబ్బారావుపేట పవన్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.